ప్రగతి పథంలో లింగారావుపాలెం


రైతుభరోసా కేంద్రం


లింగారావుపాలెం గ్రామ సచివాలయం


వైఎస్సార్ విలేజ్‌హెల్త్ క్లినిక్

ఐదేళ్ల కాలంలో రూ.34.98 కోట్ల అభివృద్ధి

- అందుబాటులోకి పౌరసేవలు
- ఓవైపు సంక్షేమ పథకాల లబ్ధి మరోవైపు గ్రామాభివృద్ధి

యడ్లపాడు: '2019కు ముందు... టీడీపీ హయాంలో ఏ పని కావాలన్నా మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిందే. పనులన్నీ మానుకుని కార్యాలయాలు, అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వచ్చేది. సిబ్బందికి లంచం ఇస్తేనే పనులు అయ్యేవి కావు. ప్రభుత్వ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకోవాల్సి వచ్చేది. పెన్షన్ కోసం అయితే రోజులు తరబడి కార్యాలయాల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చేది. 2019 తర్వాత... వైఎస్సార్‌సీపీ పాలనలో మార్పు మొదలైంది. గ్రామాల్లో సచివాలయాల ఏర్పాటు, వలంటీర్ల వ్యవస్థ అందుబాటులోకి రావడంతో కులం, మతం, వర్గం, పార్టీ వంటి వ్యత్యాసాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా పారదర్శక పాలన జరుగుతోంది. స్థానిక సమస్యలపై గ్రామ సచివాలయంలో ఫిర్యాదు చేసిన వెంటనే సమస్య పరిష్కారానికి సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. అన్ని రకాల పౌరసేవలు గ్రామాల్లోనే అందుతున్నాయి. దీంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయి. లింగారావుపాలెం గ్రామసచివాలయం వాటిలో ఒకటి. ఇక్కడ ఒకవైపు సంక్షేమ పథకాల లబ్ధి, మరోవైపు జరిగిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపించడంతో లింగారావుపాలెం గ్రామ సచివాలయంలోని ప్రజల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రెండు పంచాయతీల్లో 34.98 కోట్ల నిధులు

సచివాలయం పరిధిలో లింగారావుపాలెం, మైదవోలు గ్రామాలు ఉన్నాయి. లింగారావుపాలెం పంచాయతీలో 3195 మంది, మైదవోలులో 1455 మంది జనాభా ఉన్నారు. ఈ రెండింటిలో జగనన్న ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రూ.34,98,66,804 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధి చేకూరింది. వీటిలో డీబీటీ ద్వారా నేరుగా ఇక్కడి ప్రజలకు రూ.23,52,73,474 కోట్లు వారి ఖాతాలకు జమకాగా, నాన్ డీబీటీ ద్వారా రూ.11,45,93,330కోట్ల అభివృద్ధి పనులు జరిగాయి.



లింగారావుపాలెంలో...

ఒకే ప్రాంగణంలో సచివాల యం, ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు నిర్మించారు. సచివాలయానికి రూ.44.70 లక్షలు, ఆర్‌బీకే రూ.25.79 లక్షలు, హెల్త్ క్లినిక్ రూ.25 లక్షలు, ప్రహరీకు రూ.10 లక్షల నిధుల్ని వెచ్చించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల అభివృద్ధికి మనబడి నాడు-నేడు కింద రూ.50 లక్షల నిధులు, డంపింగ్ యార్డులో షెడ్డు ఏర్పాటుకు రూ.7 లక్షలు, గడప గడపకు నిధులు జగనన్న కాలనీ, పోస్టాఫీస్ వీధిలో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, ఎంపీల్యాండ్స్ రూ.10 లక్షలతో హిందూ శ్మశానం వద్ద, ఆర్అండ్‌బీ రోడ్డును కలుపుతూ సీసీ డ్రైన్లు, మరో రూ.20 లక్షలతో బీసీ కాలనీలోని 4 అంతర్గత సీసీరోడ్లు, రూ.2 లక్షలతో ఉప్పరపాలెం చెరువు వద్ద బోరింగ్, ఇవిగాక ఎస్సీ కాలనీలో 1.70 ఎకరాలు, బీసీ కాలనీవద్ద 2.50 ఎకరాల్లో జగనన్న కాలనీల ఏర్పాటు చేసి వాటిలో రూ.20.50 లక్షలతో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. రూ.1.10 కోట్లతో ప్రైవేటు భూమిని కొనుగోలు చేసిన ఈ కాలనీల్లో 165 మందికి పట్టాలు పంపిణీ చేసి, ఇంటి నిర్మాణాలకు హౌసింగ్ రుణాలు ఇచ్చింది.

మైదవోలులో..

రూ.19.77 లక్షలతో నాడు-నేడు కింద పాఠశాలల అభివృద్ధి, ఎస్సీకాలనీ, తంద్రి సన్నిధి చర్చి, ఆర్‌సీఎం స్కూల్ వద్ద, బీసీ కాలనీల్లో రూ.9.73 లక్షలతో సీసీడ్రైన్ల ఏర్పాటు, హిందూ శ్మశాన వాటి లెవలింగ్‌కు రూ.7 లక్షలు, గ్రామ ప్రారంభం, చివర, పీబీసీ కాలువ వద్ద రూ.3 లక్షలతో మూడుబోర్లు. రూ.6 లక్షలతో ఎస్సీకాలనీ కమ్యూనిటీ హాలు ప్రహరీ నిర్మించారు. ఇవిగాక 2.20 ఎకరాల్లో రెండు లేఅవుట్లు నిర్మించగా, వాటిలో ఒకటి ప్రభుత్వ స్థలం కాగా, రెండోవది రూ.33.65 లక్షలకు కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది. అందులో 48 మందికి పట్టాలు ఇవ్వగా, రెండోవది కోర్టు కేసు అనంతరం మంజూరైన 35 మందికి పట్టాల పంపిణీ, హౌసింగ్ రుణాలు అందించనున్నారు.

సంక్షేమానికి సమప్రాధాన్యం



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సమప్రాధాన్యం ఇస్తోంది. గ్రామంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరిగాయి. అలాగే సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయి. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే గ్రామాలు మరింత అభివృద్ధి సాధిస్తాయి.

– షేక్ కరీమూన్, లింగారావుపాలెం సర్పంచ్

అన్నివర్గాలకు మేలు



జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగింది. గ్రామంలో కులం, మతం, పార్టీ వ్యత్యాసం చూడకుండా నవరత్న సంక్షేమ పథకాల లబ్ధి చేకూరింది. సచివాలయం ద్వారా అన్ని ప్రభుత్వ సేవలు నేరుగా అందుతున్నాయి. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి క్యాంపులు స్థానికంగానే లభిస్తున్నాయి.

– గౌరీ లక్ష్మయ్య, మైదవోలు సర్పంచ్

అభివృద్ధి-మౌలిక వసతులు



రాజకీయాలకు అతీతంగా సచివాలయంలో అభివృద్ధి జరిగింది. నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి విడదల రజిని నేతృత్వంలో అభివృద్ధితో పాటు మౌలిక సౌకర్యాలు ఒనకూరాయి. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందడంతో నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ లుక్‌ను సంతరించుకున్నాయి.

– ఎ.వి. లక్ష్మీనారాయణ, లింగారావుపాలెం

జగనన్న పాలనలోనే ఆర్థికాభివృద్ధి

- మరోసారి వైఎస్ జగన్‌ను సీఎం చేసుకుందాం
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: ముఖ్యమంత్రి జగనన్న పాలనలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి వైపు పయనిస్తున్నాయని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. పట్టణంలోని 34వ వార్డు పరిధిలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రతి కుటుంబం బాగుపడేలా సంక్షేమ పథకాలను కులం, ప్రాంతం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం అందజేస్తున్నదని వివరించారు. సామాజిక తనిఖీల ద్వారా లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపికచేసి వారికి ఆయా పథకాలను అందజేస్తున్నదని వివరించారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. వార్డు, గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా అవినీతికి ఆస్కారం లేని విధంగా పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం ఎంతో భరోసా కల్పిస్తున్నదని వెల్లడించారు. మరోవైపు నాడు-నేడు వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధికి బాటలు వేస్తున్నారని తెలిపారు.

ప్రజలే స్టార్ క్యాంపైనర్లు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చెప్పినట్లు ఈ ఎన్నికల్లో ప్రజలే స్టార్ క్యాంపైనర్లు అని వెల్లడించారు. టీడీపీ నేత చంద్రబాబునాయుడు వారి ఎల్లో మీడియా ధన బలంతో ఎన్నికల్లో గెలవాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోను నూరు శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని చెప్పారు. అదే చంద్రబాబు విషయానికి వస్తే 2014 ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ గాలికివదిలివేసి మరోసారి ప్రజలను మోసం చేయడానికి కొత్త హామీలతో ముందుకు వస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని కోరారు. ఆడిన మాటను తప్పే టీడీపీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. ప్రస్తుత ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు జరుగుతున్న యుద్ధమని పేర్కొన్నారు. మీకున్న రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి అసెంబ్లీకి తనను, పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. తద్వారా జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపు నిచ్చారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ వడితే కోట్యానాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్నా, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మాజీ అధ్యక్షుడు ఏపీఎం సుభాని, కార్యదర్శి మారుబోయిన నాగరాజు, నాయకులు అల్లడి ఆదిబాబు, బి.వెంకట్‌నాయక్, పి.నరసింహనాయక్, జక్రయ్య నాయక్, దినేష్, మీసాల రవి, వెంకటరావు, ఎం.సోమ్లానాయక్, చంద్రశేఖర్ నాయక్, రెడ్డి నాయక్, వడితే శ్రీను నాయక్ పాల్గొన్నారు.

బీసీలను చిన్నచూపు చూస్తే సహించం

టీడీపీ నేతలను హెచ్చరించిన బీసీ నాయకులు


సదస్సులో పాల్గొన్న బీసీ నేతలు

శావల్యాపురం: టీడీపీ నేతలు బీసీలను తక్కువ చూపుతో చూసి హేళనగా మాట్లాడితే సహించేది లేదని మండల బీసీ సంఘం నాయకులు మాజీ జెడ్పీటీసీ సభ్యులు స్వర్ణాల వెంకట్రావు యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘం నేతలు ఐక్యంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి డాక్టరు పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్‌పై, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లిఖార్జునరావులు ఇష్టానుసారంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధం ద్వారా బీసీల సత్తా టీడీపీకు చూపిస్తామన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతితో పాటు రాజ్యాధికారంలో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. నరసరావుపేట పార్లమెంటు ఏర్పాటైన ఇన్ని సంవత్సరాల్లో బీసీలను గుర్తించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. బీసీల్లో అనిల్‌కుమార్ యాదవ్ అణిముత్యమన్నారు. 14 సంవత్సరాలు సీఎం చేసిన అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు నాయుడు రాజ్యాధికారంలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వకపోగా వ్యక్తిగత దూషణలు, విమర్శలు చేయటం మంచి సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో గ్రామపార్టీ అధ్యక్షులు వీరనారాయణ, బీసీ నాయకులు కోవూరి సునీల్‌కుమార్ యాదవ్, సర్పంచ్ యాగసిరి చెన్నమ్మ ఏసురాజు, ఎంపీటీసీ సభ్యులు దేవనబోయిన పోతురాజు, మండల కోఆప్షన్ సభ్యులు దూదెకుల హుస్సేన్, పొట్టిపాటి శ్రీనివాసరావు, బత్తుల చిన్నబ్బాయ్ యాదవ్, మైనార్టీ మండల అధ్యక్షులు దూదెకుల పెద మదార్, సొసైటీ డైరెక్టరు మద్దికుంట ఏడుకొండలు, ముదిరాజ్ నాయకులు కొంగల వాసు ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ముట్లూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

5న జామియా మసీదు ప్రారంభిస్తున్నాం

- ఇమామ్‌లు, మౌజర్లు, ముస్లిం సోదరులు అందరూ హాజరుకావాలి
- ఇచ్చిన మాట మేరకు రూ.2.30 కోట్ల సొంత నిధులతో పూర్తిచేశాం
- త్వరలో అంజుమన్ కాంప్లెక్స్ పూర్తిచేస్తాం
- నిర్మాణాలను పరిశీలించిన అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే గోపిరెడ్డి


జామియా మసీదు లోపల నిర్మాణాలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట: పట్టణ నడిబొడ్డున ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులతో రూ.2.30 కోట్ల వ్యయంతో నిర్మించిన వందేళ్ల చరిత్ర గల జామియా మసీదును ఈనెల 5వ తేదీ శుక్రవారం ప్రారంభించటం జరుగుతుందని ఎమ్మెల్యే, అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నిర్మాణంలో ఉన్న మసీదు, దాని ప్రక్కనే నిర్మాణంలో ఉన్న అంజుమన్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ తీరును పరిశీలించారు. అక్కడ ఉన్న కమిటీ సభ్యులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనితీరు గురించి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రంజాన్ పర్వదినాల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మసీదు నిర్మాణం పూర్తిచేసి ముస్లిం సోదరులకు అందజేయనున్నామన్నారు. దీనికి స్వాతంత్ర సమరయోధుడు అబ్దుల్ కలామ్ పేరు నిర్ణయించామని, ఆయన విగ్రహం కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రారంభోత్సవానికి మౌజర్లు, ఇమామ్‌లు, నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు అందరూ పాల్గొనాలని కోరారు. అంజుమన్ కాంప్లెక్స్ నిర్మాణంలో 29 షాపులకు సంబంధించి స్లాబు పూర్తిచేశామన్నారు. మరో 20 షాపులకు త్వరలో స్లాబు పూర్తి చేస్తామన్నారు. ఇచ్చిన మాటను పూర్తిచేసినందుకు తమను గుర్తుపెట్టుకొని వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనీల్‌కుమార్‌యాదవ్, తనను గెలిపించాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి కోరారు. మసీదు నిర్మాణంలో సహాయ సహకారాలు అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషా బేగం ఖాజావలి, నియోజకవర్గ రాజకీయ పరిశీలకులు గులాబ్ రసూల్, పాదిలే ఖాజా, షేక్ కరిముల్లా, హాలీవుడ్ రఘు పాల్గొన్నారు.

నేడు ఓటుహక్కుపై అవగాహన

నాదెండ్ల: ఓటు హక్కు సద్వినియోగంపై ఓటర్లకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ వర కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటలకు చిలకలూరిపేట ఏఎంజీ వద్ద నుంచి ర్యాలీ, అవగాహన సదస్సుకు బీఎల్‌వోలు, మండలస్థాయి అధికారులు, సాధారణ ప్రజలు, సిబ్బంది పాల్గొనాలని కోరారు.

పింఛన్లు అడ్డుకోవటం టీడీపీ నీచత్వానికి నిదర్శనం

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- వైఎస్సార్‌సీపీలోకి న్యాయవాది, సామాజిక వేత్త రవి కుటుంబ సభ్యులు


పార్టీలో చేరిన వంకాయలపాటి రవి కుటుంబ సభ్యులతో అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: ఇంటింటికీ పింఛన్ల పంపిణీ జరగకుండా అడ్డంపడిన టీడీపీ నాయకులు నీచమైన మనస్తత్వం గల వారని ఎమ్మెల్యే, అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పెద్దచెరువులో న్యాయవాది, సామాజిక సేవకులు వంకాయలపాటి రవి, అతని కుటుంబ సభ్యులకు కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పేదవారైన వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనారోగ్యంతో ఉన్న వారికి పింఛన్లు వలంటీర్ల సాయంతో ఇంటివద్దకే వెళ్లి అందజేయటం తమ ప్రభుత్వం నుంచే ప్రారంభమైందన్నారు. ఇది బాగా ప్రాచుర్యం పొందిందని, అందరి ఆదరాభిమానాలను చూరగొందన్నారు. దీనిని జీర్ణించుకోలేని టీడీపీ నాయకులు ఇదో నేరంగా పరిగణించారన్నారు.. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ కార్యక్రమంపై ఏదో ఒకసాకుతో న్యాయస్థానంకు వెళ్లి అడ్డం పడడం వాళ్లకు పరిపాటిగా మారిందన్నారు. ప్రభుత్వ పింఛన్ కోసం ఎదురుచూస్తున్న పేదవారి ఆకలి చూపులకు టీడీపీ నాయకులు ఏ సమాధానం చెప్తారని ప్రశ్నించారు. ప్రజలు ఎవరికి ఓటు వేయాలో ఇప్పటికే నిర్ణయించుకుని ఉన్నారని, వారి ఓటు హక్కును హరించి హక్కు ఎవరికీ లేదన్నారు. ఏ పార్టీ అయితే ప్రజలు అభివృద్ధికి కృషి చేస్తుందో ఆ పార్టీనే ప్రజలు ఆదరిస్తారని పేర్కొన్నారు. వంకాయలపాటి రవి కోరిక మేరకు మదర్ థెరీసా విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విగ్రహం ఏర్పాటుకు అన్ని అనుమతులు వచ్చే విధంగా చొరవ తీసుకోవటం జరిగిందన్నారు. కార్యక్రమంలో పట్టణ బీసీసెల్ అధ్యక్షుడు అచ్చి శివకోటి, బండి వెంకటేశ్వరరెడ్డి, వార్డు నాయకులు పాల్గొన్నారు.

ఓటర్లు రెండు బటన్లు నొక్కితేనే మళ్లీ సంక్షేమం

నరసరావుపేట: ఓటర్లు అందరూ రెండు బటన్లు నొక్కి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటే సంక్షేమపథకాలు అన్నీ అమలౌతాయని ఎమ్మెల్యే, అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 24వ వార్డు బాలయ్యనగర్‌లో మంగళవారం రాత్రి 30 కుటుంబాలకు చెందిన టీడీపీ వర్గీయులు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే గోపిరెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వలంటీర్లు ఇళ్లకు వచ్చి పింఛన్లతో సహా అన్నీ పథకాలు ఇళ్ల వద్దకే అందుతాయన్నారు. ఇప్పుడు ఆ వ్యవస్థను ఆపేయటంతో పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు అన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, మంచానికే పరిమితమైన వారు సచివాలయాలకు వచ్చి పింఛన్లు తీసుకోవాలంటే వీలయ్యే పనికాదన్నారు. ఎన్నికలకు సీఎం జగన్ ఒక్కడే వస్తున్నాడన్నారు. పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, రొంపిచర్ల జెడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబులు రెడ్డి, రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా, వార్డు నాయకులు సానికొమ్ము సుబ్బారెడ్డి, మారూరి శివారెడ్డి, పొలిమేర వెంకటరెడ్డి, పూనూరి కోటిరెడ్డి, దేవరపల్లి ఆదిరెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కుంకలగుంట శ్రీను, అనుమోలు శ్రీను, ఎం.సుభాష్‌నాయుడు, దేవరపల్లి అంజిరెడ్డి పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీలు

నరసరావుపేట రూరల్: స్టేషన్ రోడ్డులోని విత్తన దుకాణాల్లో వ్యవసాయాధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎ.మద్దిలేటి, వ్యవసాయ అధికారి బీవీ సురేష్ రెడ్డి, ఏడీఏ మస్తానమ్మ, ఏవో నరేంద్రబాబులు తనిఖీల్లో పాల్గొన్నారు. దుకాణాల్లోని స్టాక్ రికార్డ్స్, సోర్స్ సర్టిఫికెట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎ.మద్దిలేటి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ గుర్తింపు పొందిన అధికృత డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. విత్తనాల దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి బ్రహ్మయ్య, హరివినయ్, మస్తాన్‌వలిలు పాల్గొన్నారు.

వినుకొండ కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీనివాసరావు



వినుకొండ (నూజెండ్ల): వినుకొండ నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెన్నా శ్రీనివాసరావును పార్టీ అధిష్ఠానం మంగళవారం ప్రకటించింది. శావల్యాపురం మండలం ఘంటావారిపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసరావును ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల పలువురు నాయకులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.

అత్యంత శక్తివంతమైనది విద్యుత్ ఇంజినీరింగ్


విద్యుత్ టెక్నికల్ ఫెస్ట్ పత్రికను ఆవిష్కరిస్తున్న టిప్పుసింగ్, ప్రొఫెసర్ సి.హెచ్. శ్రీనివాసరావు

నరసరావుపేట రూరల్: విద్యుత్ ఇంజినీరింగ్ సమాజంలో అత్యంత శక్తివంతమైన ఇంజనీరింగ్ అని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ టిప్పుసింగ్ తెలిపారు. జేఎన్‌టీయూఏ‌ఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో ఐదవ ఎల్క్ట్రికల్ విద్యోత్ టెక్నికల్ ఫెస్ట్ 2కే-24 మంగళవారం నిర్వహించారు. ఇన్నోవేషన్, క్యాపిటల్ ఎకానమీ, నెట్‌వర్కింగ్‌లో ప్రావీణ్యత కలిగిన విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.ఎస్.కిషోర్‌బాబు, కన్వీనర్ డాక్టర్ కె.విమలకుమారి, ఫెస్ట్ స్టూడెంట్ కోఆర్డినేటర్స్ బి.సాయికుమార్, ఎస్.రిన్సి, డి.నారాయణ, పి.లావణ్యలు విద్యోత్ పత్రికను ఆవిష్కరించారు.

పీహెచ్‌సీకి బేబీ వార్మర్ మెషిన్ బహూకరణ

రొంపిచర్ల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గజ్జల నారాయణమ్మ చారటబుల్ ఆధ్వర్యంలో రూ.40 వేల రూపాయల విలువ చేసే చిన్న పిల్లల వైద్య చికిత్సలకు అవసరమైన బేబీ వార్మర్ మెషిన్ ను మంగళవారం అందజేశారు. నరసరావుపేటకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సుధీర్ భార్గవ్‌రెడ్డి వారి నాయనమ్మ పేరు మీద ట్రస్టును నెలకొల్పి చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా బేబీ వార్మర్ మెషిన్‌ను అందించారు. వైద్యశాల అభివృద్ధికి ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని డాక్టర్ సుధీర్ భార్గవ్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో పడాల సాంబశివారెడ్డి, పిల్లి ఓబుల్‌రెడ్డి, పడాల నాగిరెడ్డి, పడాల చక్రారెడ్డి, గెల్లి కోటిరెడ్డి, కల్లి వెంకటరెడ్డి, గెల్లి కృష్ణారెడ్డి, గెల్లి బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓటేయండి



రొంపిచర్ల: వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ మండల కేంద్రలో మంగళవారం నరసరావుపేట మండల ఆర్య వైశ్య సంఘం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మాట్లాడుతూ..ప్రచారానికి గ్రామస్తుల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆర్యవైశ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు గ్రామ వలంటీర్లపై ఎన్నికల కమిషన్కు తప్పుడు ఫిర్యాదులు చేసి పింఛన్ల పంపిణీకి అడ్డుపడ్డారని వారు ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు కూటమికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నరసరావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొత్తూరి కిశోర్ బాబు, ఉపాధ్యక్షులు గాదంశెట్టి రామకృష్ణ, పట్టణ ఆర్య వైశ్యసంఘ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, చేగు వెంకటేశ్వరరావు, యోగేశ్వరరావు, మద్ది రామబ్రహ్మానందరావు, పసుమర్తి ఆదినారాయణ, గొడవర్తి శ్రీనివాసరావు, గ్రామ మాజీ సర్పంచులు పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చపారపు సంజీవరెడ్డి, మేడికొండ వీరారెడ్డి, కల్లి వెంకటరెడ్డి, గెల్లి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

బొల్లాపల్లి: మండల కేంద్రమైన ఏపీ మోడల్ స్కూల్ 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వి.పద్మావతి తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 6వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులు అందజేయాలన్నారు. ప్రభుత్వ, గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు మే 22 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు అందజేయాల్సిందిగా తెలిపారు. వివరాలకు 9440327759 నంబరును సంప్రదించాలని కోరారు.

జంగాలపల్లె విద్యార్థినికి నవోదయ సీటు

నాదెండ్ల: జంగాలపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని చంద్ర పల్లవి నవోదయ విద్యాలయంలో సీటు సాధించింది. విద్యార్థిని పల్లవి ఇటీవల జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలో చక్కటి ప్రతిభతో ర్యాంకు సాధించి సీటు దక్కించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల వడిశా అనిల్‌కుమార్, ఉపాధ్యాయురాలు కె.జ్యోత్స్న అభినందించారు. పల్లవి తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తుంటారు. తమ కుమార్తెకు నవోదయలో సీటు దక్కడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

7న వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



చిలకలూరిపేట: పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులకు ఈ నెల ఏడో తేదీన వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు తెలిపారు. పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో విలేకర్ల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ఎస్ఎంఎస్ గార్డెన్స్ ముస్లిం షాదీఖానాలో సాయంత్రం ఆరు గంటలకు ఈ ఇఫ్తార్ విందు ఉంటుందన్నారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్‌ల ఆధ్వర్యంలో ఈ ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీక్ష విరమణతో పాటు అక్కడే మగ్‌రిబ్ నమాజు చదువుకొనే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ పరిధిలో ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లిం సోదరులు అందరూ హాజరుకావాలని కోరారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులతో పాటు ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ తదితర నాయకులు హాజరౌతారని వెల్లడించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, పార్టీ ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ అల్లీమియా, కౌన్సిలర్లు షేక్ యూసుఫ్ అలి, షేక్ కరిముల్లా, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, నాయకులు గులాం రసూల్, ఏపీఎం సుభాని, షేక్ అబ్దుల్ గని, సాపా సైదావలి, ఆర్కే బాజి పాల్గొన్నారు.